## అక్రమ కేసులకు భయపడేది లేదు : బీజేపీ పట్టణ అధ్యక్షులు

**తాండూరు, జనవరి 2, ప్రభాతవార్త :** అక్రమ కేసులకు భయపడేది లేదని బీజేపీ పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడ్‌పై ఎస్సీ ఎస్టీ కేసు వేయడాన్ని ఖండించారు. దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని, దళిత బంధులో బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అక్రమాలను సభలు, సమావేశాల ద్వార ప్రజలకు అవగాహన కల్పిస్తున్నందుకే ఆ పార్టీ నేతలు మురళీగౌడ్‌పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అరాచకాలను తాండూరు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. దాడులు చేయడం, అక్రమ కేసులు పెట్టించడంతో బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలు విరక్తి చెందుతున్నారన్నారు. తాండూరు ప్రాంతంలో రోజురోజుకు భారతీయ జనతాపార్టీ నాయకత్వం బలపడడం జీర్ణించుకోలేక ఇలాంటి అక్రమ కేసులను పెట్టిస్తున్నరని విమర్శించారు. రాబోవు రోజులలో బిఆర్ఎస్ పార్టీ నేతలు తగిన మూల్యం చెట్టించకతప్పదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అరాచకాలను ఎండగట్టేందుకు భారతీయ జనతాపార్టీ ఆద్వర్యంలో త్వరలో ప్రజలను చైతన్య పరిచేందకు యాత్ర నిర్వహిస్తామని తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## వివాహితకు యువకుడి వేధింపులు.. దేహశుద్ధి పోలీసులకు అప్పగింత

**ఇబ్రహీంపట్నం, జనవరి 2, ప్రభాతవార్త:** వివాహితపై మోజు పెంచుకున్న యువకుడు ఆమెపై విచక్షణారహితంగా స్క్రూడ్రైవర్‌లో దాడికి పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివాహిత అరుపులతో స్థానికులు యువకున్ని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పజెప్పారు. వివాహితకు 9ఏళ్ల క్రితం పెళ్లైయ్యింది.ఆమెకు 4ఏళ్ల పాపకూడ ఉంది.పోలీసులు,స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కందుకూరు మండలం గుమ్మడవెల్లికి చెందిన వివాహిత భర్తతో కలిసి ఇబ్రహీంపట్నంలోని యంబిఆర్‌నగర్ కాలనీలో ఇళ్ళు అద్దెకు తీసుకోని నివాసం ఉంటున్నారు. కాగా మంచాల మండలం రంగాపూర్‌కు గ్రామానికి చెందిన తునికి శివకాంత్(28) పోలీసు ఉద్యోగాల శిక్షణా తరగతుల్లో ఆమేకు పరిచయమయ్యాడు.కోంత కాలంగా ప్రేమిస్తున్నా నంటూ... భర్తను వదిలేసి వాతో వచ్చేయ్...పెళ్లి చేసుకుంటానంటూ వెంటపడుతున్నాడు. ఆమె నిరా కరించడంతో సోమవారం స్క్రూడ్రైవర్‌లో వివాహిత మోఖం.చెయ్యిపై దాడి చేశాడు. గాయపడ్డ ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించారు. నిందితునిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



వైకుంఠ ఏకాదశి పూజలు,పాల్గొన్న జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్



బాలాజీ మాడ వీధుల్లో తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న శ్రీనివాసుడు

# భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

## ప్రత్యేక పూజలందుకున్న వేంకటేశ్వరస్వామి

**కొడంగల్,జనవరి 2ప్రభాతవార్త**

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలు భక్తుల సందిడితో కిటకిటలాడాయి.పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మి వేంకటేశ్వర దేవాలయంలో ఏకాదశి ప్రత్యేక పూజలు వైభవంగా కొనసాగాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం వేకువజాము నుంచి ఆలయ అర్చకుల ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగానే స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ ంలో వైకుంఠ దా ్వర దర్శనం కోసం భక్తులు వేకువజామునుంచే ఆలయం ముందు బారులు తీరారు.భక్తుల గోవింద నామస్మరణల మద్య ఏకాదశి వైకుంఠ ద్వార దర్శనం,వీధి ఉత్స వాన్ని వైభవంగా నిర్వహించారు.వేకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ కౌన్సి లర్ మధుసుదన్‌యాదవ్,పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,డీఏస్ఎస్ జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ, మురారి వశిష్ట,నందారం ప్రశాంత్,బాలప్రకాష్,ధారూర్ సీఐ అప్పయ్య,ఎంట్ల మల్లయ్య వేకువజామున ఆలయానికి చేరుకొని ఉత్తర ద్వారా దర్శనంతో శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి వైభవం,ఉత్తరాయణ పుణ్యకాలానికి ముందు ఏకాదశి నుంచి శ్రీనివాసుడు యోగ నిద్ర నుంచి మేల్కొనే పవిత్రమైన రోజుగా పిలువబడుతుంది.దీంతో వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి పేరుతో ఉత్తర ద్వారా దర్శనోత్స వం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.స్వామివారితో గోదాదేవి, గోపికలు,భగవతోత్తముదు కలిసి క్షీరాన్నం ఆరగించిన పవిత్రమైన రోజుగా వైకుంఠ ఏకాదశి ఖ్యాతి గాంచింది.తిరుమల తిరుపతి



వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పల్లకి సేవలో బంగారు స్వర్ణరథం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట కోట్‌పల్లి సర్పంచుల సంఘం అధ్యక్షుడు బార్వాద్ సర్పంచ్ వెంకటేశ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు,

### మేడ్చల్‌లో..

**మేడ్చల్, జనవరి 2. ప్రభాతవార్త ః** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని మేడ్చల్ మండల ప్రజలు అంత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. సోమవారం ఉదయం నుండే భక్తులు దేవాలయాలకు వెళ్లి స్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. దీంతో దేవాలయాలు భక్తులు కిటకిటలాడాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాలను అంత్యంత వైభవంగా సుందరీకరించి తగిన ఏర్పాట్లు చేశారు. మండలంలోని రావల్‌కోల్ జయదర్శిని టౌన్‌షిప్‌లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి, ఘన్‌పూర్‌లోని క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి, అత్వె ల్లిలోని వెంకటేశ్వర స్వామి, గౌడవెల్లిలోని శ్రీ రామానుజ స్వామి దేవాలయాల్లో స్వామి వారు ఉత్తర ద్వారా దర్శనం ఇచ్చారు. ఈ దేవాలయాల్లో స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల భక్తులు వందలాదిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

స్థానిక నాయకులు జడ్పీ చైర్మన్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎ. సురేశ్, ఆలయ కమిటీ చైర్మన్ పోలగోని రాజేశ్ గౌడ్, కౌన్సిలర్లు నర్రీ ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, కొర్రెముల గ్రామ సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంటు గొంగళ్ల బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, నాయకులు నర్రీ కాశయ్య, బి. సత్తిరెడ్డి, అబ్బవతి నర్సింహ, బి. బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

### ఉద్దెమర్రిలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు

**శామీర్‌పేట, జనవరి 2, ప్రభాతవార్త**

ఉద్దెమర్రి గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి (శ్రీవిష్ణు-శ్రీశివాలయం) ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగాయి. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు జరిగాయి. పూర్వం నాలుగువందల సంవత్సరాల క్రితం అక్కన్న,మాదన్నలు నిర్మించిన అక్కన్న మాదన్నల ఆలయాలు వీటిలో శ్రీవేంకటేశ్వరస్వామి కొలువు ధీరటం జరిగింది. ఈ ఆలయంలో ప్రతిఏటా, ప్రతినిత్యం దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ దేవాలయంలో (శ్రీవిష్ణు-శ్రీశివాలయం) ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి పూజలు ఉత్తర ద్వారం ద్వార భక్తులకు దర్శనాలు కల్పించటం జరుగుతుంది. సోమవారం ఉదయం నుంచి వైకుంఠ ఏకాదశి సందర్భంగ భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి శ్రీవేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవటం జరిగింది. ఈ వైకుంఠ ఏకాదశి సందర్భంగ మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్య వర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, మూడుచింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, కార్పోరేటర్ పవన్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

### ఘట్‌కేసర్‌లో..



శ్రీవారి ఆలయంలో శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, కోట్‌పల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు



స్వామివారిని దర్శించుకుని పూజలు చేసిన చైర్మన్ బి. కొండల్ రెడ్డిని శాలువా కప్పి సత్కరించిన కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు

దేవస్థానం ఆల్వార్ దివ్యప్రభంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో కోడంగల్ వెంకటేశ్వర ఆలయంలో శ్రీమాన్ ధరూరి శ్రీనివాసాచార్యులతో ఆస్తాన విద్వాంసులతో తిరుప్పావై పారాయణం కార్యాక్రమాలను నిర్వహించారు.కార్యక్రమాల్లో భక్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.అలాగే శ్రీఅభయాంజనేయ స్వామి,సిద్దనొంపు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు ః ఎమ్మెల్యే

కొడంగల్ ప్రజల ఆరాధ్యదైవం శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనంతో ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు.కొడంగల్ శ్రీవారి ఆలయ కళ్యాణ మండపం నిర్మాణానికి మంజూరైన నిధులతో త్వరలోనే పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

### తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపీ

**కోట్‌పల్లి, జనవరి 02, ప్రభాతవార్త;** కుటుంబ సభ్యులతో వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న చెవేళ్ల ఎంపీ రంజి త్‌రెడ్డి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీ తిరు మల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో తిరుపతి చేరుకొని వెంకటేశ్వర స్వామి దర్శనం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి

### పోచారంలోని దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 2, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని పలు దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం భక్తులు పెద్ద ఎత్తున ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని పూజలు చేశారు. పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లోని శ్రీ గిరి వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున పోటేత్తారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కౌన్సిలర్, సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్‌ల ఆధ్వర్యంలో దేవాలయాన్ని ముస్తాబు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్‌లు స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు చైర్మన్ కొండల్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించి స్వామి వారి ప్రసాదం అందజేశారు. యంనంపేట్‌లోని శ్రీ భూనీళ సమేత రంగనాథ స్వామి ఆలయానికి వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. ఆలయాన్ని సందర్శించిన ముఖ్యుల్లో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డిలు స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా

**ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:** సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ముక్కోటీ ఏకాదశి సందర్భంగా మండలంలోని పలు వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల నిర్వహకులు భక్తులకు ఉత్తర ప్రవేశద్వారం నుంచి స్వామి దర ్శనం కల్పించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం, ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయ కస్వామి, శ్రీవెంకటేశ్వర ఆలయం, శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి, చౌదరిగూడ విజయపురికాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, ఘట్‌కేసర్ వేమనానగర్‌లోని శ్రీవిజయవెంకటేశ్వర స్వామి ఆలయం, గీతామందిర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, ఎన్ఎఫ్‌సీనగర్ లోని విశ్వేశ్వరగిరి క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశికి సందర్భంగా భక్తులు స్వామి దర ్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి చంధనం, తులసీపూజ, పుష్పాలతో అర్చనలు చేశారు. ఆలయాలను మామిడి తోరణాలు, వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాలయ ఆవరణల్లో కర్రలతో క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులను వరుస క్రమంలో ఉత్తర ద్వారం నుంచి దర ్శనానికి అనుమతించారు. పులువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు స్వామి దర్శనానికి విచ్చేయగా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వాహనాలు పెద్ద సంఖ్యలో రావడంతో పార్కి ంగ్‌కు కాస్తా ఇబ్బందులు ఎదురయ్యాయి.



లారీ, కారు ఢీ కొనడంతో ముందుబాగం నుజ్జునుజ్జు అయిన కారు

## లారీ, కారు ఢీ .. వ్యక్తికి తీవ్ర గాయాలు

**కోట్‌పల్లి, జనవరి 02, ప్రభాతవార్త;** లారీ కారును డిక్కోటిన వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన బంట్వారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మధ్వాపూర్ గ్రామం వద్ద చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రారం ఇలా ఉన్నాయి. కోహీర్ నుండి బంట్వారం మండలం మీదిగా సల్బత్తాపూర్ గ్రామం నుండి వికారాబాద్ వెళ్తున్నా కారు టీఎస్12ఈటి6749 గల వాహనాన్ని మధ్వాపూర్ గ్రామం లోపల నుండి వస్తున్నా టీఎస్12యుపి8174 గల లారీ బంట్వారం నుండి వస్తూన్నా కారును గమనించకుండా లారీ డ్రైవర్ అజాగ్రత్త నడపడంతో వేగంతో లారీ కారును డికోట్టడంతో కారు ముందుబాగం ధ్వంసం కావడంతో కారులో ప్రయాణీస్తున్న ముగ్గురిలో ఒకరికి కోహీర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన బుర్క కరుణాకర్ (40)కి తీవ్ర గాయాలు కావడంతో పాటు కాలు విరగడం జరిగింది. లారీ డ్రైవర్ దాసరి గోరెప్పకు ఎలాంటి ప్రమాదం జరగలేదని ప్రమాదవశాత్తు కారులో ఉన్న వ్యక్తికి తీవ్రంగా రక్త గాయాలైన కరుణాకర్‌ను వారి కుటుంబీకులు మేరుగైన చికిత్స నిమిత్తం కోరకు హైదరాబాద్‌కు తరలించడం జరిగిందని లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగిందని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు.



గోపాల్‌రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

## పైండ్ల గోపాల్‌రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**-క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి : మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్**

**చేవెళ్ళ, జనవరి 2, ప్రభాతవార్త**

క్రీడా పోటీలు యువతలో స్నేహ సంబందాలు మెరుగుపడుతాయని ఉమ్మడి ఎపి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో పైండ్ల గోపాల్‌రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఎపి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ గెలుపోటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమి చెందినప్పుడు కుంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నిం చాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో టోర్నమెంట్‌లను నిర్వహించడం మూలంగా క్రీడాకారుల్లో దాగివు న్న ప్రతిభ బయటపడుతుందన్నారు.క్రీడా కారులను ప్రోత్స హించేందుకు టోర్నమెంట్‌ను నిర్వహి స్తు న్న మధుసూదర్‌రెడ్డి బ్రదర్స్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అద్యక్షుడు పడాల వెంకట్‌స్వామి, ఎస్ఐ ప్రదీప్‌కుమార్,నాయకులు చింపుల సత్యనారాయణరెడ్డి, సున్నపు వసంతం, బీంభరత్, బండారు ఆగిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, మదుసూదన్‌గుప్తా, పెంట య్యగౌడ్, గంగి యాదయ్య, జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నత్తి క్రిష్ణారెడ్డి, మద్దేల శ్రీనివాస్, దర్శన్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, యాలాల మహేశ్వర్‌రెడ్డి, జగన్ గౌడ్, రవీందర్‌గౌడ్, మహ్మదన కలీమ్, మాణిక్యం, సుశాంత్, నరేందర్‌రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, నిర్వహకులు పైండ్ల జితెందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అనంద్, చాంద్‌పాషా, శివారెడ్డి,బద్రి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ నిఖిలకు శుభాకాంక్షలు

**వికారాబాద్, జనవరి 02, ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం టీయూడబ్ల్యూజే-ఐజేయు నాయకులు జిల్లా కలెక్టర్ నిఖిల ం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవె న్యూ అధికారి అశోక్ కుమార్ లను కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటరమణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డి.ఆనంద్, పి.చుక్కయ్య, ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మార్చుతున్న సిఎం కేసీఆర్

**- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్**



ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, జనవరి 2, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తూ సర్పంచుల పరిస్థితిని అగమ్యగోచరంగా మార్చుతున్నారంటూ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. సోమవారం షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక విధానాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని ఆయన మండి పడ్డారు. రాష్ట్రంలో గ్రామానికి ప్రథమ పౌరులుగా నిలిచే సర్పంచులకు నిధులు విడుదల చేయకుండా, వచ్చిన నిధులను పక్క దారి పట్టిస్తూ సర్పంచులను, ప్రజలను ముఖ్యమంత్రి కేసీఆర్ పరేషాన్‌కు గురి చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. ఇలాంటి నియంత పాలనను కాంగ్రెస్ పార్టీ ఎంత మాత్రం సహించబోదని ఆయన హెచ్చరించారు. ఎందరో సర్పంచులుగా ఎన్నికై పుట్టిన ఊరికి మంచి చేయాలనే సంకల్పంతో రాజకీయాలకు వచ్చిన వారికి కేసీఆర్ వ్యవహరిస్తున్న తీరుతో గ్రామంలో నానా ఇబ్బందులు పడుతున్నారు. సరియైన నిధులు మంజూరు కాక గ్రామాల్లో పనులు సక్రమంగా చేయలేక అటూ ప్రజలతో సహితం చీవాట్లు తినాల్సి న పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు ప్రథమ పౌరులే ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థమవుతుందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌కు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పబోతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని, వారి హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ నడ్డి విడగొడుతుందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రతిపక్షాలు పోలీసులకు శత్రువులు కావలిసి వస్తుందని చురకలు అంటించారు. ప్రభుత్వ ముసుగులో పోలీసులు ఆందోళనలను అడ్డుకోలేరని ఆయన హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కారించాలి

**- అధికారులను ఆదేశించిన రెవెన్యూ అధికారి హరిప్రియ**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2, (ప్రభాతవార్త) :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కారించాలని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పలువురు వారి సమస్యలను తెలియజేస్తు రెవెన్యూ అధికారి హరిప్రియకు ధరఖాస్తులు చేసుకున్నారు. వారి ధరఖాస్తులు స్వీకరించిన రెవెన్యూ అధికారి వీటిని సత్వరమే పరిష్కారించడానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జాప్యం లేకుండా వెంటనే పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణిలో వివిధ సమస్యలపై 85 ధరఖాస్తులు వచ్చాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారి హరిప్రియ

## శిక్షణా కేంద్రాల ద్వార మహిళలకు ఉపాధి అవకాశాలు

**ఉచిత మగ్గం వర్క్‌లో మహిళలకు శిక్షణా తరగతులు ప్రారంభం.**

**షాద్‌నగర్, జనవరి 2, (ప్రభాతవార్త) :** మహిళలకు మగ్గం వర్క్‌లో ఉచితంగా శిక్షణ తరగతులను నిర్వహించి వారికి ఉపాధి మార్గం చూపించేందుకు ఫరూక్‌నగర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కమ్యూనిటీ హాల్‌లో నెహ్రు యువకేంద్రం, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్ జిల్లా యూత్ ఆఫీసరర్ టీ.ఐజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహిళా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా, ఉపాధ్యక్షురాలు అడ్వకేట్ సబియా సుల్తానాలు ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్కిల్ డెవలప్మెంట్‌లో భాగంగా సుమారు 30 మంది మహిళలకు మగ్గం వర్క్‌పై శిక్షణ తరగతులు ప్రారంభించామని, ఇందులో మగ్గం వర్క్‌లతో పాటు, బ్లౌజ్ డిజైనింగ్‌లు తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు. మూడు నెలల పాటు ఉచితంగా నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది మహిళలు స్వయంగా తమ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి వీలు ఉంటుందని వారు తెలిపారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే ప్రతి ఒక్కరు సంపూర్ణంగా శిక్షణ తీసుకొని సమాజంలో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ట్రైనీ యాస్మిన్ బేగం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టానికి కేంద్ర ప్రభుత్వం ఉరి : అంజయ్య



ఉపాధి కూలీలతో కలిసి మాట్లాడుతున్న అంజయ్య

**యాచారం, జనవరి 02 ప్రభాతవార్త**

కే ంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి ఉరివేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. అంజయ్య ఆరోపించారు. సోమవారం ఆయన సాగర్ రోడ్డులో పనిచేస్తున్న కూలీలను కలిసి వారితో మాట్లాడారు. 2022లో పనిచేసిన కూలీలకు డబ్బులు నేటికీ రాకపోవడంతో వందలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసే కుట్రలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. చట్టంలో నూతన మార్పులు చేసి ఉదయం, సాయంత్రం రెండు పూటలా పనిచేయాలని, ఫోటోలు తీయాలని, గ్రామంలో 20 పనులు మాత్రమే చేయాలని, ఒక పని పూర్తి అయిన తరువాతనే మరో పనిచేయాలని నిబంధన తీసుకురావడం కుట్రలో భాగమేనన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఉపాధి హామీ చట్టంలో తెచ్చిన మార్పులను వెంటనే రద్దు చేయాలని, పాత పద్దతినే కొనసాగించాలని, కేరళ ప్రభుత్వం ఇస్తున్న ట్లుగా రోజు కూలీ రూ. 800 ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, బడ్జెట్ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కూలీలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ జిల్లా, మండల క్యాలెండర్ ఆవిష్కరణ



టిఎస్‌యుటిఎఫ్ జిల్లా, మండల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,పాల్గొన్న ఎంఇఓ వసంతకుమారి, జిల్లా అధ్యక్షులు జయసింహారెడ్డి, మండల అధ్యక్షులు పి.తిరుమలేశ్, తదితరులు

**శామీర్‌పేట, జనవరి 2, ప్రభాతవార్త**

టిఎస్‌యుటిఎఫ్ జిల్లా, మండల క్యాలెండర్‌ను శామీర్‌పేట మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపిపి) డి.ఎల్లుబాయిబాబు ఆవిష్కరించారు. సోమవారం శామీర్‌పేట మండల ఎంఇఓ ఆఫీస్ (మండల విద్యావనరుల కేంద్రం) వద్ద టిఎస్‌యుటిఎఫ్ జిల్లా, మండల క్యాలెండర్ 2023ను ఎంపిపి విచ్చేసి ఆవిష్కరించారు. వీరితో పాటు ఎంఇఓ వసంతకుమారి, జిల్లా టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు జయసింహారెడ్డిల చేతుల మీదుగా 2023 టిఎస్‌యుటిఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు పి.తిరుమలేశ్, ప్రధాన కార్యదర్శి యు.కుమార్, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షులు బి.రాములు, ఎ.నాగపూర్ణిమ, లాల్‌గడిమలక్‌పేట్ జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం గురువాచారి, సిఆర్‌పిలు గోవర్ధన్, సుజాత,స్వప్న, మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ధారూరు సీఐ గా అప్పయ్య



జిల్లా ఎస్పీ కోటిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న సీఐ లు తిరుపతిరాజు, అప్పయ్య

**వికారాబాద్, జనవరి 02, ప్రభాతవార్త:** ధారూరు సీఐ గా అప్పయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ధారూరు సీఐ గా పని చేస్తున్న తిరుపతిరాజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని డీసీఆర్‌బీ సీఐ గా బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో డీసీఆర్‌బీ సీఐగా విధులు నిర్వహిస్తున్న అప్పయ్య ధారూరు సీఐ గా బదిలీపై వచ్చారు. సీఐ లు తిరుపతి రాజు, అప్పయ్యలు జిల్లా ఎస్పీ కోటిరెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహితులతో వెళ్ళి వ్యక్తి మృతి

**బషీరాబాద్,జనవరి 02,ప్రభాతవార్త:** ఇద్దరు స్నేహితులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం చేపలు పట్టేందుకు వెళ్ళి ఒ వ్యక్తి మృతి చెందిన సంఘటన బషీరాబాద్ మండల పరిధిలోని కాశీంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన బోయిని రాములు (38) చేపల వేటకు చెరువులో దిగి వల తొలగించె క్రమంలో వలకు చిక్కుకొని చెరువులో మునిగిపోవటంతో గ్రామస్థులు చెరువులో గాలించి మృతదేహన్ని సాయంత్రం వెలికి తీశారు.విషయం తెలుసుకున్న బషీరాబాద్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. మృతుడి భార్య అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపారు.మృతుడు చేపలవలకుచిక్కి మృతి చెందాడా లేక ఎవరైనా హతమార్చి ఉంటారా అనేది పోలీసుల విచారణలో తెలనుంది.చేపల వేటకు వెళ్లి మరణిస్తున్న వారిలో రాములు మూడవ వ్యక్తి కావటం గామనార్హం.

# నిరుపేద కుటుంబాలకు నిలువెత్తు ధైర్యం కెసిఆర్

## ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, జనవరి 02 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలు పేదలకు వరంగా మారాయని ఇ బ్రహింపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ సుచరిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 52 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల కింద రూ. 52,06,302, 19 మంది లబ్దిదారులకు రూ. 6,64,000 విలువ చేసే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలన్నీ నిరుపేదలకు అందుతున్నా యన్నా రు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయన్నా రు. అర్హత గల పేదలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకం ప్రారంభైన నాటి నుండి నేటి వరకు 1674 మంది లబ్దిదారులకు రూ. 16,75,94,184 లబ్ధి చేకూరిందని తెలిపారు. ఎంపిపి కొప్పు సుకన్య భాష మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ బాగానే ఉన్నా దళిత బంధు మాత్రం అర్హత కలిగిన లబ్దిదారులకు అందడం లేదన్నారు. తెల్లరేషన్ కార్డుదారులకే సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అడగకుండానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. పేదింటి ఆడపడుచులు అందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని, ఈ పథకం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తోటి రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు హబీబుద్దీన్, శ్రీనివాసరెడ్డి, కాలె సంతోష మల్లేష్, కంబాలపల్లి ఉదయశ్రీ, కంబాలపల్లి సంతోష, నాయిని నరసింహారెడ్డి, ఎంపిటిసి బాబు, టిఆర్ఎస్ నాయకులు బిలకంటి శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసి కర్నాటి రమేష్‌గౌడ్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాల్వల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

## మౌలిక సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయం

**శంకర్‌పల్లి, జనవరి 2, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు దాతలు తమవంతు సహాయసహకారాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పర్వేద గ్రామ సర్పంచ్ అనితాసురేందర్‌గౌడ్ తెలిపారు. దాత జైపాల్‌రెడ్డి సొంత నిధులు రూ.45 లక్షలు వెచ్చించి గ్రామంలో మరో కాలువల నిర్మాణానికి చేపట్టే పనులను సోమవారం గ్రామ సర్పంచ్ అనితాసురేందర్‌గౌడ్, ఎంపీటీసీ వెంటక్‌రెడ్డి దాత జైపాల్‌రెడ్డి తదితరులు కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా పర్వేద గ్రామ సర్పంచ్ అనితాసురేందర్‌గౌడ్ మాట్లాడుతూ.... దాత జయపాల్‌రెడ్డి గ్రామంలో మురుగు కాల్వలను నిర్మాణాన్ని చేపట్టేందుకు సొంత నిధులు వెచ్చించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.దాత జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్వచ ్ఛంద సంస్థలు దాతలు ముందుకు రావాలని, అప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు రవిందర్, కాంత్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు సుధాకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, యాదయ్య, కృష్ణ, నర్సిలు, జగదీష్, పంచాయతీ కార్యదర్శి వసంత, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# అవుట్‌సోర్స్ సిబ్బందిపై ప్రిన్సిపాల్ వేధింపులు !

**- ప్రిన్సిపాల్‌ను బదిలీ చేయకుంటే ఆత్మహత్య చేసుకుంటాం**

**- విధులు సక్రమంగా నిర్వహించకనే తనపై లేనిపోని ఆరోపణలు**

**- సిబ్బందిపై ఏజెన్సి నిర్వహకులకు ఫిర్యాదు చేసానన్న ప్రిన్సిపాల్**



పురుగు మందు డబ్బాలతో అవుట్‌సోర్స్ సిబ్బంది

**పెద్దేముల్, జనవరి 2, ప్రభాతవార్త:** ప్రిన్సిపాల్ వేదింపులు భరించలేక క్రిమిసంహారక మందు సేవించి తాము ఆత్మహత్య చేసుకుంటామని అవుట్ సోర్స్ సిబ్బంది సోమవారం హెచ్చరించారు. విధులు సక్రమంగా నిర్వహించకనే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రిన్సిపాల్ అంటున్నారు. వివరాలలోకి వెళితే....పెద్దేముల్ మండలం గొట్టపల్లి మాడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యాభోధనలు కొనసాగుతున్నాయి.మొత్తము 414మంది విద్యార్థులకు గాను 17 మంది ఉపాధ్యాయులు విద్యాబోధనలు జరుపుతున్నారు. అవుట్ సోర్సింగ్ కిందట పీఈటిగా ప్రశాంత్‌రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్‌గా మధుసూధన్‌రెడ్డి, అటెండర్‌గా లాలప్ప, వాచ్‌మెన్‌గా రమేష్ కొనసాగుతున్నారు. అయితే తమ పనులను కాకుండా ఇతర పనులు చెబుతు, కనీసం పోన్‌లో కూడా మాట్లాడనివ్వకుండా ప్రిన్సిపాల్ గాయత్రి అడ్డుపడుతున్నారని అవుట్ పోర్స్ సిబ్బంది ఆరోపించారు. పాఠశాల ఆవరణలోకి వెళ్ళిన ఎందుకు బయటకు వెళుతున్నారని, మీకు అక్కడేమి పని అంటు చీటికి మాటికి తమను వేదింపులకు గురిచేస్తోందని అన్నారు. తమ విధులు తాము సక్రమంగా నిర్వహిస్తున్న ప్రిన్సి పాల్ జోక్యం చేసుకుంటు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆమే వేధింపులు తాము భరించలేకపోతున్నామని, ఆమేను వెంటనే బదిలి చేయాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్‌ను బదిలి చేయకుంటే తాము క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి విషయమై ప్రిన్సిపాల్ గాయత్రిని వివరణ కోరగా..అవుట్ సోర్స్ సిబ్బందిగా పనిచేస్తున్న ప్రశాంత్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, లాలప్ప, రమేష్‌లు విధులు సక్రమంగా నిర్వహించకనే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎవరి పని వారు చేసుకోకుండా నలుగురు జతగా కూడి ఇతరులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మధుసుధన్‌రెడ్డికి కంప్యూటర్ పని రాదని అతనిపై ఏజెన్సికి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసానని అన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం తాము ఎంతో కష్టపడి పనిచేస్తున్న తమపై లేనిపోని ఆరోపణలు చేస్తు మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రిన్సిపాల్ గాయత్రి అన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయిలు ఖర్చుచేసిన పాఠశాలలో ఒకరిపై ఒకరికి సఖ్యత లేక విద్యాభోధనలు కుంటుపడేలా చేస్తున్నారని, ఇందుకు సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పరిస్థితిని చక్కదిద్దేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న అధికారులు

**బషీరాబాద్,జనవరి 02,ప్రభాతవార్త:** బషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయానికి పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 61 లో అక్రమ ఇంటి నిర్మాణాలు చేస్తుండటంతో అధికారులు వాటిని కూల్చివేశారు.ఈ సందర్భంగా బషీరాబాద్ తహశీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేస్తుండటంతో తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఉదయం రెవెన్యూ సిబ్బందితొ కలిసి అక్రమఇంటి నిర్మాణాలు జరుపుతున్న స్థలానికి వెళ్లి కట్టడాలను నిలిపి వేశామన్నారు.అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవన్నారు.ఇదిలా ఉండగా అనుమతులు లేకుండా బషీరాబాద్ మండలంలో ఇలా ఎన్నో ఇంటి నిర్మాణాలు పూర్తి కావస్తున్న అధికారులు ఆలస్యంగా స్పందించటం పలు విమర్శలకు తావిస్తోంది.



అరెస్టు అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులు ఖండిస్తున్నాం

**శంకర్‌పల్లి, జనవరి 2, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రామపంచాయతీలకు నిధులు రాక సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని సోమవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే ధర్నా కార్యక్రమానికి వెళ్తున్నారన్న సమాచారంతో శంకర్‌పల్లి మున్సిపల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను శంకర్‌పల్లి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కి తరలించారు. ఈ అరెస్టును మండల అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి ఖండించారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పంచాయతీలకు నిధులు కేటాయించే వరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, ఎస్టీసెల్ దేవుల నాయక్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, మోకిల సర్పంచ్ సుమిత్రమోహన్‌రెడ్డి, కౌన్సిలర్ ్స తౌఫిక్, జొన్నాడ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎజాస్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, శంకర్‌పల్లి టౌన్ అధ్యక్షులు ప్రశాంత్‌కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు యాదవరెడ్డి, సర్తజ్ తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులను సహించేది లేదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**షాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనుమల రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల నిధుల మళ్లింపు సమస్యలపై ఇందిరా పార్క్ వద్ద నిరసన తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధమవుతే వారనిఇ ముందస్తుగా అరెస్టు చేయడం ఏమిటన్నారు. షాబాద్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచడం హక్కులను హరించడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉదయం 5గంటల అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రోజురోజుకు బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో నమ్మకం పోయిందని, రాబోవు రోజుల్లో తమకు అధికారం దక్కదని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశ్నించే గొంతుకులను అడ్డుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం యువజన అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి, ఎల్గొండగూడ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు రవీందర్, మహ ్మద్ ఖుద్దుస్, నరెడ్లగూడెం జంగయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్, శ్రీనివాస్, ఎండీ బుర్హాన్, గౌరీశ్వర్, వెంకట్‌రెడ్డి, యాదయ్య, చంద్రయ్య, కృష ్ణ, శ్రీనివాస్, మల్లేష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీరప్ప కళ్యాణమహోత్సవం



బీరప్ప కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న భక్తులు

**శంకర్‌పల్లి, జనవరి 2, ప్రభాతవార్త :**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్నశంకర్‌పల్లిలో సోమవారం గ్రామస్థులు బీరప్ప బోనాలు కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సొసైటి చైర్మెన్ బద్ ్ధం శశిదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్ గుప్తా, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంత్‌రెడ్డి, విజయ్, కృ ష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, జగన్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విషు ్ణవర్ధన్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, చందుగౌడ్, మహేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## తాగునీటి తంటాలు

**బషీరాబాద్,జనవరి 02,ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల పరిధిలోని ఎక్మాయి గ్రామం హరిజనవాడ ప్రజలు తాగునీరు లేక వారం రోజుల నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.ఈ విషయంపై వార్డు సభ్యుడికి, కార్యదర్శి కి,సర్పంచ్ కి విన్నవించిన ఫలితం లేకుండా పోయిందన్నారు.తమ వార్డులో నీటి సమస్యను తీర్చాలని కోరటంతో సోమవారం నాడు పంచాయతీ నీటి ట్యాంకర్ తో నీరు అందించినట్లు వారు తెలిపారు.ఈ సమస్యను త్వరగా తీర్చాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



మంత్రికి కిడ్డి బ్యాంకు డబ్బులు అందజేస్తున్న విద్యార్థి

## కిడ్డి బ్యాంకు డబ్బులను మంత్రికి అందజేసిన విద్యార్థి

**-శభాష్ అసద్....అంటూ మంత్రి సబితారెడ్డి అభినందనలు**

**శంకర్‌పల్లి, జనవరి 2, ప్రభాతవార్త :**

విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పిలుపు మేరకు స్పందించి ఓ విద్యార్థి తాను దాచుకున్న డబ్బులతో నోట్‌పుస్తకాలు కొని మంత్రికి అందించి గొప్ప మనసు చాటుకున్నారు. శంకర్‌పల్లి రేవతి పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న జిలాని కుమారుడు ఎండీ అసద్ కిడ్డి బ్యాంకులో దాచుకున్న 1500రూపాయాలతో నోట్ పుస్తకాలను కొని సోమవారం శ్రీనగర్ కాలనీలోని నివాసంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మంత్రి చిన్నారి విద్యార్థి అసద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం తాను ఇచ్చిన పిలుపుకు స్పందించి 5వ తరగతి విద్యార్థి ముందుకు రావడం ఎంతో గొప్ప విషయమని, ప్రతి ఒక్కరు ప్రతి సందర్భంలో బోకేలు, శాలువాలకు బదులు విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. తనతో పాటు ఎవరిని కలిసిన నోట్ పుస్తకాలు, బ్యాగులు, వాటర్ బాటిళ్లు, పెన్నులు, పెన్సిళ్లు, అంగన్‌వాడీ పిల్లలకు మ్యాట్లు అందించాలన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న వేలాది భక్తజనం



వైకుంఠ ఏకాదశి సందర్భంగా రత్నాలయంకు భారీగా తరలివచ్చిన భక్తజనం దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 2, ప్రభాతవార్త**

వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకుని అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వేలాదిగ తరలివచ్చి దర్శించుకున్నారు. సోమవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంకు నగరంలోని పలు ప్రాంతాల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి, శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవటానికి విచ్చేశారు. రత్నాలయం ట్రస్ట్ చైర్మన్ వెంకటేశం ఆధ్వర్యంలో భక్తుల రాకకోసం అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు రత్నాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేక పూజలు, భక్తుల దర్శనాలు జరిగాయి. రత్నాలయంలో కలియుగదైవంగా బావించే శ్రీవేంకటేశ్వరస్వామిని వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవటం ప్రత్యేకతను చాటుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అన్ని ఏర్పాట్లు ట్రస్ట్ వారు చేశారు. రత్నాలయం ప్రాంగణంలో భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండ ఉండటానికి ముందస్తుగ శామీర్‌పేట పోలీసులు కూడ బందోబస్తును ఏర్పాటు చేశారు. రత్నాలయంకు ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రాక కొనసాగింది. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవటానికి పలు ప్రాంతాల నుంచి రావటంతో కొన్ని గంటల పాటు భక్తులతో రత్నాలయం కిక్కిరిసిపోయింది. ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి రోజున, అదే విధంగ నూతన సంవత్సరం జనవరి 1న కూడ భారీ సంఖ్యలో భక్తులు రత్నాలయంకు విచ్చేయటం ప్రతి ఏటా కొనసాగుతుంది. ఈ సారి కూడ జనవరి 1వ తేదీ తోపాటు మరుసటి రోజున 2న వైకుంఠ ఏకాదశి రావటంతో రెండు రోజుల పాటు రత్నాలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

**శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో..**

అలియాబాద్ చౌరస్తా సమీపంలో గల శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలోనూ వైకుంఠ ఏకాదశి సందర్భంగ శ్రీసత్యనారాయణ స్వామిని ఉత్తర ద్వారం ద్వార భక్తులు దర్శించుకున్నారు. భక్తుల రాక కోసం ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కూడ భారీ సంఖ్యలో విచ్చేసి శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామిని దర్శించుకున్నారు.



వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవటానికి వచ్చిన భక్తజనం దృశ్యం

# ఘనంగా ముక్కోటి ఏకదశి ఉత్సవాలు



నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల చేస్తున్న వీరశైవ లింగాయత్‌లు

## బసవేశ్వరుడి జీవితం అందరికీ ఆదర్శం

### క్యాలెండర్ విడుదల చేసిన సంఘం అధ్యక్షుడు

**నందిగామ, జనవరి 2, (ప్రభాతవార్త) :** వీరశైవ లింగాయత్‌ల జీవితాల్లో వెలుగులు నింపిన బసవేశ్వరుడు అందరికీ ఆదర్శ ప్రాయుడని నందిగామ మండల వీరశైవ లింగాయత్ సంఘం గౌరవ అధ్యక్షుడు మోముల చంద్రశేఖర్ అప్ప అన్నారు. సోమవారం నందిగామ మండల సల్వేంద్రిగూడ గ్రామంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక, సమాజిక, రాజకీయ రంగాలలో వెనకబడిన వీరశైవ లింగాయత్‌లు హక్కుల సాధన కోసం ఏకం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతాపూర్ బద్రప్ప, రామలింగం, మోముల నవీన్, ఎం పార్వతమ్మ ఎం బుచ్చమ్మ, ఎం నందిని తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ శుభాలు చేకూరాలి

### భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పూజలు



శివరామాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న నాయకుల దృశ్యం

**నందిగామ, జనవరి 2, (ప్రభాతవార్త) :** పరమ పవిత్రమైన ముక్కోటి ఏకాదశి ప్రజలందరికీ శుభాలు, ఆరోగ్యం ఐష్టఐశ్వరా ్యలు చేకూరాలని రంగారెడ్డి జిల్లా ఎంపిటీసీల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ భగవంతుని వేడుకున్నారు. మండల కేంద్రమైన నందిగాలో ఉన్న శ్రీశివరామాంజనేయస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ పర్వదినం సందర్భంగా ఆలయంలో అభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో షాద్‌నగర్ ఎఎంసి చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి. మాజీ సింగ్ విండో చైర్మన్ ఆర్ రవీందర్‌రెడ్డి, బలిజ లింగం, బి రాంరెడ్డి, కృష్ణారెడ్డి, వంకాలయల రాంరెడ్డి, కుందారం వెంకట్‌రెడ్డి, గోవు యాదయ్య, ప్రభయ్య, సి నర్సింలు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంపై సిబిఐ చేత విచారణ జరిపించాలి

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వసంతం



కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసిన చేవెళ్ల ఎస్ఐ

**చేవెళ్ళ, జనవరి 2, ప్రభాతవార్త**

పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, సర్పంచుల నిధులను దారి మళ్లించిన బిఆర్ఎస్ ప్రభుత్వంపై సిబిఐతో విచారణ జరిపించాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సున్నపు వసంతం డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్ నిధులు దారి మళ్లింపునకు నిరసనగా ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న దర్నాలోపాల్గొనేందుకు వెళ్లకుండా సోమవారం చేవెళ్ల మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా 14,15 ఆర్థిక సంఘం నిధులను కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా రైతు బందుకు రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులను మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏలా దారి మళ్లీస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వంకు తగిన గుణపాఠం చేప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, పెంటయ్యగౌడ్, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి యాలాల మహేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగియాదయ్య, జిల్లా మైనార్టి కార్యదర్శి మహమ్మద్‌హనీఫ్, మండల పార్టీఉపాధ్యక్షుడు మద్దేల శ్రీనివాస్, సోషల్ మిడియా చేవెళ్ల మండల అద్యక్షుడు మాణిక్యం, తలారం నర్సింలు, మల్కాపూర్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మారంలో పారిశుద్ధ్య పనులు



పారిశుధ్య పనులు చేయిస్తున్న సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 02,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలో సోమవారం సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులలో గల చెత్త చెదారాన్ని ఎత్తి వేశారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. మురుగు కాలువలలో ఉన్న చెత్త చెదారాన్ని ఎత్తి ఎత్తి వేసి మురుగు కాలువలను శుభ్రంగ చేశారు. గ్రామంలో ఎప్పటి కప్పుడు పారిశుధ్య పనులు చేయించి గ్రామాన్ని పరిశుభ్రంగ ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ వివరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామంలో అన్ని పనులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు విడుదల అయితే గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుచుకునేందుకు వీలుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న శంషాబాద్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి (చేవెళ్ళ - ప్రభాతవార్త)



దేవాలయంలో పూజలు చేస్తున్న చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి



ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో పాల్గోన్న భక్తులు



పూల మాలలతో స్వామిని అలంకరిస్తున్న దేవాలయ పూజారి శ్రీపాదు పంతులు

**చేవెళ్ళ, జనవరి 2, ప్రభాతవార్త :**
చేవెళ్ల శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను దేవాయలం పుజారి శ్రీపాదు పంతులు ఘనంగా నిర్వహించారు. గత 50 ఎళ్లలో ఎప్పుడు జరుగని విధంగా ఉత్సవాలను జరిపించారు. దేవాలయం ప్రాంగణంలో ఎంతో మంచిగా పుష్ప గుచ్ఛాలతో అలంకరించడం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. దేవాలయంలో ఏర్పాటు ఎంతో మంచిగా ఏర్పాటు చేయడంతో భక్తులు అదిక సంఖ్యలో దేవాలయంను సందర్శించి దర్శనం చేసుకున్నారు. ఉదయం 4 గంటలకు అభిషేకం చేశారు. 5 గంటలకు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయం ప్రాంగణంలో స్వామిని గరుడ సేవను చేశారు. గరుడ సేవకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జనంతో చేవెళ్ళ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయం కిక్కిరిసి పోయింది. భక్తులు అదిక సంఖ్యలో రావడంతో క్యూలైన్‌లో రావాలని శ్రీపాదు పంతులు వారి కోసం ప్రత్యేకంగా బారికడ్లను ఏర్పాటు చేశారు. దేవాలయంకు వచ్చిన భక్తులకు ప్రసాదంతో పాటు మంచి నీటి వసతిని కల్పించారు. దేవాయలంకు వచ్చిన భక్తులు సేద తీర్చేందుకు అలయ ప్రాంగణంలో కుర్చునేందుకు ప్రత్యేంగా వసతులను కల్పించార్తు. చేవెళ్ళ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయం దిన దినం అభివృద్ధి

### భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

చేందడంలో పాటు భక్తుల సంఖ్య కూడ విపరితంగా పెరు గుతుందని, ఇందుకు కారణం అలయ పుజారి శ్రీఎదు పంతులు చేస్తున్న కృషి మూలంగానే అంటూ భక్తులు ఎంతోగానో బహిరంగంగానే కితాబునిస్తున్నారు. దేవాలయం దర్మకర్త దేవుని వామనాచార్యులు, మేనేజరు శ్రీనివాసుల సలహామేరకు దేవాలయంను అభివృద్ధి చేయడంతో పాటు పూజలను కూడ అంగరంగ వైభవంగా పంతుళ్లు పుజారులు శ్రీకాంత్, శ్రీపాదులు నిర్వహిస్తున్నారు. చేవెళ్ళ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పుజలు తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయంను తలపిస్తున్నాయని, రానున్న కాలంలో చేవెళ్ల అలయం తెలంగాణ రెండవ తిరుపతి మారనుందని భక్తులు తాకిడిని పరిశిలిస్తే స్పష్టంగా తెలుస్తుంది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని చేవెళ్ళ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామికి సుమారు రెండున్నర లక్షలు విలువ చేసే వెండి దీపం తాలను చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ దంపతులు టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, శివరంజనిలు దేవస్దానం ధర్మకర్త శ్రీపాదు, ఇఒ శ్రీనివాస్‌లకు అందజేశారు. చేవెళ్ల సర్పంచ్ దంపతులు బండారి శైలజా ఆగిరెడ్డిలు ప్రత్యేకంగా పుజలు చేశారు.

### ఆధ్యాత్మికతతోనే మోక్ష మార్గం

**షాద్‌నగర్, జనవరి 2, (ప్రభాతవార్త) :** ఆధ్యాత్మికతతోనే మోక్షానికి మార్గం లభిస్తుందని ఫరూఖ్‌నగర్ మండల జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. సోమవారం జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వార వెంకట్ రాంరెడ్డి, రజిత దంపతులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముక్కోటి ఏకాదశి సందర్భంగా సర్వ మానవళి స్వామి వారిని భక్తిశ్రద్దలతో దర్శించుకుంటుందని పేర్కొన్నారు. జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. స్వామి వారి కటాక్షం ప్రజలపై ఎల్లవేళలా ఉంటుందని, నియోజకవర్గంలో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

#### షాబాద్‌లో...

**షాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా షాబాద్ మండలంలోని షాబాద్‌లో శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం, దైవాలగూడలో శ్రీవెంకటేశ్వర దేవాయలం, నాగర్‌గూడలో శ్రీకృష్ణ దేవాలయంలో సోమవారం ఉదయం ఉత్తర ద్వారా దర్శనం నిర్వహించారు. విష్ణు, లలిత సహస్రనామ పారాయణం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం, స్వామి వారి శోభయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకోనేందుకు భక్తులు అధిక సఖ్యంలో తరలివచ్చారు.

#### కొందుర్గులో..

**కొందుర్గు, జనవరి 2, (ప్రభాతవార్త) :** వైకుంఠ ఏకాదశి వేడుకలను మండల ప్రజలు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నర్సింహ్మ స్వామి ఆలయం, రామాలయాలకు సోమవారం తెల్లవారుజామునవే భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిపై నరసింహ్మ స్వామి ఉత్తర ద్వారం ద్వార గాడిబాయి హన్‌మాన్ దేవాయలయం వరకు మేళాతాళాలతో ఊరేగింపు తీశారు. ఊరేగింపుకు ముందు భక్తులు మహిళలు, యువకులు పిల్లలు భక్తి పాటలు పాడుతూ వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండలంలోని వెంకిర్యాల చెక్కపల్లి వెంకటేశ్వర ఆలయాలల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్పీటీసీ దంపతులు



షాబాద్‌లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నాయకులు



ఊరేగింపుగా పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

# న్యాయ సేవా సంస్థ ద్వారానే పేదలకు న్యాయం

### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్

**వికారాబాద్, జనవరి 02, ప్రభాతవార్త:** పేద ప్రజలకు మెరుగైన న్యాయ సేవలందించేందుకు జిల్లా న్యాయ సేవా సంస్థల సేవలు ు ప్రారంభించినట్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 23 జిల్లాలలో న్యాయసేవా సంస్థల ు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ సోమవారం ఉదయం 9.30 గంటలకు వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరము వికారాబాద్ జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన లీగల్ సర్వీస్ భవనాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.సుదర్శన్ ప్రారంభించారు. సీనియర్ న్యాయమూర్తి డి.బి.శీతల్ ు జిల్లా న్యాయసేవ సెక్రెటరీగా నియమించడం జరిగింది. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మెన్ కె.సుదర్శన్ మాట్లాడతూ, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయ సేవ దొరుతుందని అన్నారు. ాతన జిల్లాలు ఏర్పాటుకాక ముందు మండల న్యాయసేవ ఉండేదని, దానిద్వారా కొంత పరిమితిలో ఉన్న కేసులు మాత్రమే చూసేందుకు వీలు ఉండేదని తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న కేసులు చూసే అవకాశము జిల్లా న్యాయ సేవ ద్వారా చూడవచ్చని పేర్కొన్నారు. సమస్యాల ు జిల్లా న్యాయసేవ అధికార సంస్థలో అప్పీలు పెట్టుకున్నట్లయితే నోటీసు ద్వారా ఇరు పక్షాల కక్షిదారులను పిలిచి మాట్లాడటం జరుతుందని తెలిపారు. కక్షిదారుల ఇరువురి మద్య రాజీ కుదరకుంటే, సమస్య పరిష్కారం కాకుంటే తిరిగి కోర్టుకు వెళ్లి కేసు వేసుకోవచ్చని తెలిపారు. రకరకాలకేసుల ు సైతం ఈ ప్రిలిటిగేషన్ ద్వారా పరిష్కరించవచ్చని తెలిపారు. ఎవరికైనా ఏదైనా కేసు ఉండి, న్యాయవాదిని పెట్టుకోలేని స్థోమతలలో ఉన్న వారు ఈ సంస్థ ను సంప్రదిస్తే వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కోర్టు ఫీజు కట్టలేని నిరుపేదలు ఎవరైనా ఇక్కడ అప్పీలు పెట్టుకుంటే కోర్టు ఫీజు ు ఈ సంస్థ కట్టి కేసువేయడం జరుగుతుందన్నారు. జిల్లా న్యాయసేవ సంస్థ ద్వార గ్రామీణ ప్రాంతాల ప్రజలలో చట్టాల పైన అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీకాంత్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ శృతిదూత. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, జిల్లా అదన కలెక్టర్ రాహుల్‌శర్మ, వికారాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు డి.లక్ష్మణ్, కార్యదర్శి జగన్, సీనియర్ న్యాయవాదులు గోపాల్ రెడ్డి, కమల్ రెడ్డి, సంపూర్ణానంద్, వెంకటేష్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



వికారాబాద్‌లో జిల్లా లీగల్ సర్వీస్ భవనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.సుదర్శన్



తూంపల్లి గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ మహేష్‌బాబు

## నర్సరీని పరిశీలించిన ఎంపిడిఓ

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 02,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో ఉపాధి హామీ నర్సరీని ఎంపిడిఓ మహేష్‌బాబు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నర్సరీ పనులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామంలో 10వేల మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు తయారు చేసినట్లు ఆయన తెలిపారు. వచ్చే వర్షాకాలంలో గ్రామాల్లో మొక్కలు నాటేందుకు నర్సరీలలో ప్రస్తుతం పనులు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కుల్కచర్ల;జనవరి 02,ప్రభాతవార్త;** ముదిరాజుల కుటుంబాలకు తమ వంతు సహకారాలు అందిస్థామని గ్రామ ముదిరాజ్ సంఘం అద్యక్షుడు శివరాములు, మత్స్య సహకార సంఘం అద్యక్షుడు వేపూరి గోపాల్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని అంతారం గ్రామంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బోయిని లక్ష్మమ్మ మరణిం చడంతో ఆమె అంత్య క్రియల నిమిత్తం ముదిరాజ్ గ్రామ కమిటి తరుపున 10500 రూపాయలు అంత్యక్రియల నిమిత్తం ఆమె కుటుంబానికి అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ గ్రామంలో ముదిరాజ్ కుటుంబాలు ఏకతాటిపై నిలుస్తూ సహకారాలు అందించుకుంటామని ప్రభుత్వం ముదిరాజులపై చిన్నచూపు చూస్తోందని నాయకుల విజయాన్ని శాసించే ముదిరాజులకు బిసి బందు ప్రవేషపెట్టి ఆదుకోవాలని వారు తెలిపారు. పార్టీలకు అతీతంగా ముదిరాజ్ హక్కులకై సంఘటితంగా పోరాటం సాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజి సర్పంచ్ బోయిని మొగులయ్య, వేపూరి చంద్రమౌళి, బోయిని సాయన్న, బోయిని రామయ్య, బోయిని పెంటయ్య, కావలి రాంచంద్రయ్య, బోయిని బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలి

**షాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :**
ముదిరాజులు అని ్న రంగాల్లో రాణించాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు లింగం తెలిపారు. సోమవారం షాబాద్‌లోని ముదిరాజ్ భవన్‌లో సంఘం నాయకులతో కలిసి 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువులను ముదిరాజ్లకే ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మాసయ్య, సంఘం నాయకులు పాలమాకుల జంగయ్య, కూర వెంకటయ్య, జనార్ధన్, కావలి చంద్రశేఖర్, బాల్‌రాజ్, వెంకటయ్య, నర్సింలు, రాంచెంద్రయ్య, శ్రీనివాస్, గౌరీశ్వర్ తదితరులు ఉన్నారు.




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

# బిఆర్ఎస్ నాయకులవి దిగజారుడు, చిల్లర రాజకీయాలు

## -బిజెపి జిల్లా నాయకులు హన్మంతు, మహిపాల్ యాదవ్‌ల ధ్వజం

**యాలాల జనవరి 2,ప్రభాతవార్త :** యాలాల మండల బిఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కోల్కుంద హన్మంతు, మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్‌యాదవ్‌లు పేర్కొన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం వారి అసమర్ధ రాజకీయాలకు అద్దం పడుతోందని ఎద్దేవా చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడుపై బిఆర్ఎస్ నాయకులు పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసును వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగ యాలాల మండల కేంద్రంలో సోమవారం వారు మీడియా సమావేశం నిర్వహించి మండల బిఆర్ఎస్ నాయకుల వ్యవహారంపై నిప్పులుచెరిగారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా స్వచ్ఛందంగా బిజెపిలో చేరడాన్ని జీర్ణించుకోలేక పోలీసులను వాడుకొని బిజెపి నాయకులపై అక్రమ కేసులు బనాయించేందుకు పురమాయిస్తున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి నాయకులపై తప్పడు కేసులు బనాయిస్తే భయపడే ప్రసక్తే లేదన్నారు. గతంలో ఇంత చిల్లర రాజకీయాలు ఎన్నడూ చూడలే దని వారు వాపోయారు. భారతీయ జనతా పార్టీ నాయకలు పోలీసు కేసులకు భయపడే వారు కాదని గుర్తించుకోవాలన్నారు. కోకట్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకు లు స్వచ్ఛందంగా బిజెపిలో చేరారని, ఆ కార్యక్రమంలో మా పార్టీ నాయకుడు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడు దళితులను కించ పరిచేలా మాట్లాడారని ఆరోపిస్తూ పోలీసులతో తప్పడు కేసు బనాయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఎన్కెపల్లి, పేర్కంపల్లి గ్రామాలలో బిజెపిలో చేరిన యువకులపై బిఆర్ఎస్ అధ్యక్షులు రవిందర్‌రెడ్డి పోలీసులతో వేధింపులకు గురి చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. మండలంలో బిజెపి పటిష్టం కావడాన్ని బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకే ఇలాంటి కక్ష్య పూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహాంకారంతో అక్రమ కేసులు బనాయిస్తూ రాజకీయాలు చేస్తే తాము ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నామని సవాల్ చేశారు. బిఆర్ఎస్ నాయకత్వంపై విశ్వాసం లేకనే యువత బిజెపి కండువా కప్పుకుంటున్నారని వారు తెలిపారు. వలసలను ఆపేందుకు చేతనైతే మీ పార్టీ శ్రేణుల్లో విశ్వాసనీయత పెంచాలే కానీ, మీ అసమర్ధత, అసహనాన్ని బిజెపి నాయకులపై చూపించడం సబబు కాదని హితువు పలికారు. ప్రశాంత రాజకీయాలు కొనసాగుతున్న యాలాల మండలంలో బిఆర్ఎస్ నాయకులు కులాల, మతాల మద్య చిచ్చు పెట్టి విభేదాలు సృష్టిస్తూ కక్ష్యపూరిత రాజకీయాలకు ఆజ్యం పోయడం మంచిది కాదన్నారు. అధికార మదంతో రాజకీయాలు చేయడం ఎవ్వరికీ శోభనివ్వదని, అది శాశ్వతం కూడా కాదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హన్మంతు ,మహిపాల్‌తో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## కేంద్రం పత్తి దిగుమతిని నిలిపివేయాలి

**షాబాద్, జనవరి 2, ప్రభాతవార్త** విదేశాల నుండి దేశంలోకి పత్తి దిగుమతిని కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగే గజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలో రైతులతో కలిసి సంఘం మండల సమావేశం నిర వ్హించారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ.... పత్తి దిగుమతిపై సుంకాన్ని తగ్గించడంతో వ్యాపారులు విరివిగా విదేశాల నుండి పత్తి కొనుగోలు చేస్తూ దేశీయ పత్తిని కొనడం లేదన్నారు. దీంతో పత్తి ధరలు రోజురోజుకు పడిపోతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విదేశీ పత్తి దిగుమతిని నిలిపివేయాలన్నారు. ఈకార్యక్రమంలో సం ఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, రామస్వామిగౌడ్, పెంటయ్య, మండల కమిటీ సభ్యులు చంద్రబాబు, యాదయ్య, బాలయ్య, మహేందర్‌రెడ్డి, రవీందర్, శివ, అంజయ్య, భూపాల్, రైతులు తదితరులు ఉన్నారు.

## వైకుంఠ ఏకాదశితో ఆలయాల కిటకిట

ఖైరతాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాలు స్థానికంగానే కాకుండా సుదూరంలో ఉన్నటువంటి వెంకటేశ్వరుని దేవాలయాలు తెల్లవారుజాము నుండే కిక్కిరిసిపోయాయి. ప్రత్యేక పూజాలతో పాటుగా పలు తీపి వంటకాలు స్వామివారికి నైవేద్యంగా పెట్టడం జరిగింది. ఒకవైపు కొత్త సంవత్సరం కావడం, మరోవైపు వైకుంఠ ఏకాదశి మొదటి వారంలోనే ఆరంభం అనేది భక్తులకు సంతోషాన్ని కలిగించినట్లయింది. ఎవరికి వరాఉ కుటుంబసమేతంగా దేవాలయాలకు తరలివచ్చి దర్శించుకోవడం, కుంకుమ, పసుపు, పువ్వులు తదితర వంటి వాటితో అర్చనలు చేయించుకోవడం కనిపించినట్లయింది. ఇందు ఆలయాల నిర్వాహకులు, పండితులు కూడా భక్తులకు అన్ని విధాలుగా తీర్థప్రసాదాలు అందించారు.

## కార్వాన్‌లో టీడీపీ బలోపేతానికి కృషి


కాసాని జ్ఞానేశ్వర్‌ని కలిసిన కార్వాన్ టీడీపీ నాయకులు

మెహిదీపట్నం, జనవరి 2, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బండారి వెంకటేష్ తెలిపారు. గతంలో పార్టీని వీడిన నాయకులు మరల పార్టీలోకి వస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్వాన్ నియోజకర్గంలో టీడీపీలోకి వస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడంతో నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ని కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా బండారి వెంకటేష్ మాట్లాడుతూ...టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ప్రాంతం అన్నిరంగాలలో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరాన్ని మహానగరంగా విస్తరించి అభివృద్ధి చేసిన ఘనత నారాచంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. తెలంగాణలో రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. కలిసిన వారిలో నాయకులు డాక్టర్ ఏ.ఎస్.రావు, డాక్టర్ లోకేష్, శివరాజ్ ముదిరాజ్ కార్యకర్తలు ఉన్నారు.

## సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు బసయాత్ర


ప్రజాసమస్యలను తెలుసుకుంటున్న జిజివైఎఫ్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్, జనవరి 2 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకుగాను దళిత వాడ బసయాత్రను చేపట్టడం జరుగుతుందని గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులుగడ్డం శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. జాంబాగ్ డివిజన్ పరిధిలోని మాలకుంట బస్తీ ఉంటున్న దళితులను ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా 40 ఏళ్లనుంచి ఇక్కడే గుడిసెలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నట్లు స్థానిక ప్రజలు గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో మాలకుంట బస్తీ అధ్యక్షులు శివకుమార్ మాదిగ, బిఆర్ఎస్ నాయకులు జయశంకర్, ఆర్.ఎ.వినోద్ కుమార్, శేఖర్‌నాయక్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా ఉత్సవాలు


పోటోరైటప్:జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం ప్రాంగణంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్ష్మీ సుక్తాంహోమం చేస్తున్న కార్పోరేటర్ దేదిప్య విజయ్‌కుమార్

యూసుఫ్‌గూడ, జనవరి 2, ప్రభాతవార్త : ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంగళరావునగర్ జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం ప్రాంగణంలో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 4గంటల నుంచే ఉత్తరద్వారా స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌ కర్యాలు కలగకుండా ఆలయ కమిటి చైర్మన్ చిన్న రమేస్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈవేడుకల్లో స్థానిక కార్పోరేటర్ దేదిప్య విజయ్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా నూతన ఆలయ దేవదాయ ధర్మదాయ శాఖ కమిటి నియమించినప్పటి నుంచి ఆలయంలో అన్ని ఉత్సవాలను సాంప్రదాయ బద్దంగా భక్తి పారవశ్యంలతో భక్తులు ఇన్ని సౌకర్యాలను కల్పిస్తుందన్నందుకు భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పవన్, సత్యం, ఆదిత్య, దేవేందర్ శర్మ, శ్రీనివాస్ గుప్త, నర్సింగరావు, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

### కార్వాన్ సబ్జిమండి గంగపుత్ర సంఘం అధ్యక్షునిగా ఆనందేశి విజయ్ కిషోర్

మెహిదీపట్నం, జనవరి 2, ప్రభాతవార్త : కార్వాన్ సబ్జిమండి గంగపుత్ర సంఘం నూతన అధ్యక్షునిగా ఆనందేశి విజయ్ కిషోర్ ఎన్నికైనారు. గంగపుత్ర భవనంలో సోమవారం జరిగిన ఎన్నికల ఎలక్షన్ కమిటీ చైర్మన్ గాండ్ల నీరంజన్ బాబు, గుడుమని సదానంద్, మురారి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొని ఆనందేశి విజయ్ కిషోర్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో గంగపుత్ర సంఘం సభ్యులు 95 శాతం పాల్గొని మద్దతు తెలిపినట్లు, ఈ ఎన్నిక 1 సంవత్సరం పాటు కొనసాగు తుందని చైర్మన్ గాండ్ల నీరంజన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విజయ్ కిషోర్‌ని సంఘం సభ్యులందరు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం విజయ్ కిషోర్ మాట్లాడుతూ గంగపుత్రుల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గంగపుత్రుల కోసం ప్రవేశ పెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు.



చిక్కడపల్లి వెంకటేశ్వర ఆలయం ముఖద్వారం వద్ద భక్తులు, అల్వాల్ బాలాజీ ఆలయంలో భక్తులు



కార్యక్రమంలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, డాక్టర్ విజయలక్ష్మి తదితరులు, ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

# వైకుంఠ ద్వార దర్శనానికి పోటెత్తిన భక్త జనసందోహం

**గోవింద నామాలతో హోరెత్తిన శ్రీవారి సన్నిది**

**చిక్కడపల్లి..** ఎక్కడ చూసిన భక్త జనసందోహం..ఎటు చూసిన గోవిందభక్త జన సందోహంతో చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం కిటకిటలాడింది. సోమవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను పురస్కంచుకుని వైకుంఠ ద్వారదర్శనంతో భక్తులు పులకించిపోయారు. తెల్లవారుజామునన మూడున్నర గంటల నుంచే హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో భక్తులతో హోరెత్తింది. నాలుగు గంటల ప్రాంతంలో దేవాలయం ద్వారాలు తెరుచుకోవడంతో భక్తులు భక్తి పారవశ్యంతో ఊగిపోయారు. 'ఏడుకొండలవాడా వేంకటరమణ గోవిందా.. గోవిందా', 'అపద మొక్కులవాడా అనాధరక్షక గోవిందా...గోవిందా అంటూ జయజయధ్వానాలు చేయడంతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరణలు చేశారు. దాదాపు సోమవారం ఒక్కరోజే లక్షకుపైగా శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. గజగజ వణికే చలిని సైతం లెక్క చేయకుండా తెల్లవారుజామున మూడు గంటలకే అలయం వద్ద భక్తులు బారులుతీరి ఉండడం కనిపించింది. అంతకుముందు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య సుప్రభాత సేవతో స్వామి వారికి కైంకర్యాలు నిత్యారాధనన, పాలాభిషేకం, బంగారు పుష్పార్చనన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎం.అంజన్‌కుమార్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్‌ముది రాజ్, రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, సంఘసేవకురాలు, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ విజయలక్ష్మి, ఎంవిఎస్‌ఎం.గుప్తా, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, ఉదయ్‌కుమార్ భాగవత్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంఎన్.శ్రీనివాసరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త సోమా సురేశ్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, సిఐ ఎన్.సంజయ్‌కుమార్, ముషీరా బాద్ సిఐ జహంగీర్ యాదవ్, ఐపిఎస్, ఐఎఎస్ అధికారులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**బాలాజీ ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**అల్వాల్..** వైకుంఠ ఏకాదశిని పురస్కరిం చుకుని భక్తులు ఆలయాలకు పోటెత్తారు. దేవుని అల్వాల్‌లోని నాలుగు శతాబ్ధాలు చరిత్ర కలిగిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిను ఉత్తర ద్వారం నుంచి దర్శించుకోవడానికి తెల్లవారు జాము 4గంటలు నుంచే భక్తులు బారులు తీరడం జరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేసింది. రాజ కీయ ప్రముఖులు అధికార యంత్రాంగం ఏడు కొండలు వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. కార్పొరేటర్లు జితేందర్‌నాథ్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డితో పాటుగా మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ స్థానిక వివిధ పార్టీలకు చెందిన నేతలు స్వామి సన్నిధికి వచ్చారు. ఆలయ ఈఓ నరేందర్ వంశ పారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైయించార్‌లు ఇతర సిబ్బంది భక్తులకు సూచనలు సలహాల ఇస్తూ దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు.

**శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు.**

**నిజాంపేట్..** వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం నియోజకవర్గంలోని ఆలయాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారిని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ 16వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజల్లో భక్తిభావనలు వెల్లివిరియాలి: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్**

**చిక్కడపల్లి..** ప్రజల్లో భక్తిభావనలు వెల్లివిరియాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. చిక్కడపల్లి శ్రీవారి ఆలయంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకుని విజయఫౌండేషన్ అధినేత్రి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఎం.విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు బాదాంపాలును ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, టిఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నేతలు కొండపల్లి మాధవ్, ముచ్చకుర్తి ప్రభాకర్, ఆర్.వివేక్, కొంద్రెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

**అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి**

**కెపిహెచ్‌బి కాలనీ..** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వివేకానందనగర్ డివిజన్‌లోని వేంకటేశ్వరనగర్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో సోమవారం ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేకంటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించి భక్తి శ్రద్ధలతో స్థానిక ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జి.సంజీవరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆస్కానీ వెంకటస్వామి సాగర్, ప్రధాన కార్యదర్శి జి.ఎస్.రెడ్డి, కమిటీ సభ్యులు స్వామివారి ఊరేగింపులో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వరనగర్‌కు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఊరేగింపు సందర్భంగా హారతులు పట్టి భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామిని కొలిచారు.


100ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీలక్ష్మీనారాయణ ఆలయంలో మర్రి పూజలు


సీతాఫల్ మండి శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్


ఎస్పీరోడ్డు వీరహను మాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

**వైకుంఠ ఏకాదశి న భక్తులతో కళ కళ లాడిన దేవాలయాలు.**

**బేగంపేట..** వైకుంఠ ఏకాదశి పర్వదినోత్సవాన్ని పురస్కరిం చుకొని పలు ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. సికింద్రాబాద్ జనరల్ బజార్‌లోని 100సంవత్సరాల చరిత్ర కలిగిన పూర్తిగా వానమామలై సంప్రదాయం ప్రకారం నిత్య పూజలు నిర్వహించే శ్రీలక్ష్మీనారాయణ ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి ఆలయానికి తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దాల మండపంలో స్వామి వారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టు కుంది. ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మాజీఎన్‌డిఎంఏ ఉపాధ్య క్షులు, సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, భాజపా నాయకులు మర్రిశశి ధరరెడ్డి స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మర్రిని సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేసారు.

**వైకుంఠ ఏకాదశి పూజల్లో పాల్గొన్న పద్మారావు గౌడ్**

**అడ్డగుట్ట..** వైకుంట ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ సీతాఫల్ మండిలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం నుండి స్వామి వారిని దర్శించుకున్నారు. పద్మారావు గౌడ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు, కార్పోరేటర్లు సామల హేమ, సునీతలు పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న అతిథులను ఆలయ చైర్మన్ నోములప్రకాశ్, శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

**స్వామి వారి అనుగ్రహం డివిజన్ ప్రజలకు ఉండాలి : కార్పోరేటర్ చీరె**

**బేగంపేట..** వైకుంఠ ఏకాదశి పర్వదినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ ఎస్పీరోడ్డులోని శ్రీవీరహనుమాన్ దేవాయలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్‌లు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీ.శ్రీధరాచార్యులు కార్పోరేటర్ దంపతులతో పూజలు నిర్వహింపజేసి తీర్ధ ప్రసాదాలను అందజేసారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ సుచిత్రా శ్రీకాంత్ మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహం ఉండాలని కోరారు.

## స్వామి వారిని దర్శించుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి : ఎమ్మెల్యే సాయన్న


పెరుమాల్ దేవాలయంలో పూజలు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, జనవరి 2 ప్రభాత వార్త: స్వామి వారిని దర్శించుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ శివాజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఉత్తర ద్వారం ద్వారా వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం వైకుంఠ ఏకాదశి ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యమూర్తి, చైర్మన్ వై.నర్సా రెడ్డి, ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తేజ్‌పాల్, కాశిరెడ్డి నరేందర్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నరిసింహ్మా ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, నరేశ్, టిఆర్ఎస్ నాయకులు సదానంద్ గౌడ్, పనస సంతోష్, ముప్పిడి మధుకర్, మురళీ యాదవ్, నవీన్, రాయ్ వెంవకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయన్న దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వచణం చేశారు. అదే విధంగా మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బేవరేజేషషన్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టిడిపి నేత ముప్పిడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి ఎరువును తయారు చేసేందుకు ప్లాంట్లు నిర్మాణం

**బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్**


కొత్వాల్‌గూడలో నిర్మించనున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రీసోర్స్ పార్క్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, అధికారులు

నార్సింగి, జనవరి 2 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కోసం కొత్వాల్ గూడలో నిర్మించనున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రీసోర్స్ పార్క్ ప్రాంతాన్ని సోమవారం మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, అధికారుల బృందంతో కలిసి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ నుంచే అన్ని డంపింగ్ యార్డుల వద్ద దుర్వాస రాకుండా ఉండేందుకు, చెత్త నుంచి ఎరువును తయారు చేసేందుకు ప్లాంట్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఎకరం భూమిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రీసోర్స్ పార్క్‌ను నిర్మిస్తారని, భూమిని చదును చేసేందుకు స్థలంను పరిశీలించామన్నారు. పెద్ద పెద్ద గోతులు ఉండడంతో వీటిని పూడ్చి లెవల్ చేయాలని అధికారులకు మేయర్ సూచించారు. ఈ గుంతలు మూసేందుకు ఎంత ఖర్చు అవుతుందో ఎస్టిమేట్ వేసి చెప్పాలని తెలిపారు. కార్పోరేషన్ ఎస్ఇ శివానంద్, డిఇ యాదయ్య, ఏఇ రాజీవ్, మేనేజర్ వేణుగోపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్‌లు స్థలాన్ని కొలిచి ఎంత లోతు, ఎంత వెడల్పు ఉందో తెలుసుకున్నారు. ఎస్టిమేట్ వేసి కౌన్సిల్‌కు అందజేస్తామని, కౌన్సిల్ నుంచి తీర్మాణం చేసి నిధులు మంజూరు చేస్తే పనులు ప్రారంభించడం జరుగుతుందని అధికారులు వివరించారు.

## పురవీధుల్లో స్వామివారి రధోత్సవం


వివేకానంద నగర్ కాలనీలోని వైకుంఠ ఏకాదశికి శ్రీభూనీ సమేత వెంకటేశ్వర స్వామి దేవాయలంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ పులిగోళ్ళ శ్రీనివాస్‌యాదవ్

యూసుఫ్‌గూడ, జనవరి 2, ప్రభాతవార్త : ధనుర్మాస్ పురస్కరించుకుని వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులు దర్శించుకున్నారు. ఉదయం 4గంటల నుండి ఆలయంలో చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీవారి కల్యాణంతో పాటు విశేష పూజలను నిర్వహించారు. సాయంత్రం శతసహస్ర తులసీ దళర్చన తో పాటు బ్రహ్మశ్రీ కోడగండ్ల శ్రీరామశర్మ గురుజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలనీలోని పురవీధులల్లో స్వామివారి రధోత్సవం అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలం మధ్య నిర్వహించారు. ఈవేడుకలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఫౌండర్ చైర్మన్ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కేశవరావు, గొప్పిరాళ్ళ ప్రకాశ్‌రావు, రామారావు, బొంతు హరికృష్ణ, విజయ్, సురేష్ ముదిరాజ్, శ్రీనువాస్, సైదయ్యపాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం: హోంమంత్రి


హోంశాఖ మంత్రి మహమూద్ అలీని కలిసిన చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి మహ్మద్ సలావుద్దీన్ లోథీ

చార్మినార్, జనవరి 2 ప్రభాతవార్త : మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ మూద్ అలీ అన్నారు. చార్మినార్ నియోజకవర్గం బిఆర్ ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలా వుద్దీన్ లోధీతో పాటు పలు వురు నాయకులు కలిసి మంత్రి మహామూద్ అలీకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ హామేర్,లాయక్ అలీతో పాటు నియోజకవర్గానికి చెందిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్ని పూజలు చేస్తున్న గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జ్ ప్రేమ్‌కుమార్‌దూత్, యువ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్‌లు

## వైకుంఠ ఏకాదశి ప్రత్యే పూజలో పాల్గొన్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



తార్నాక, జనవరి 2 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జియాగూడలోని చారిత్రాత్మక శ్రీ రంగనాథ స్వామిని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి దర్శించుకొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదం అందజేశారు. ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.

## మెడికల్ ఆఫీసర్‌ను సన్మానించిన బస్తీ నేతలు


బస్తీ దావఖాన మెడికల్ ఆఫీసర్ మంజూలను సన్మానిస్తున్న అంబేద్కర్ నగర్ బస్తీ నాయకులు

అడ్డగుట్ట,జనవరి 2 ప్రభాతవార్త: రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లోని బస్తీ దావఖానాలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె.మంజూల దేవి పదోన్నతిపై అమన్‌గల్ పిహెచ్‌సీకి బదిలీ అయిన సందర్భంగా సోమవారం బస్తీ నాయకులు బత్తుల నారాయణ, రౌతు రాజయ్య, ఎస్.రాము, చిన్నవీరయ్య, జోడి బ్రదర్స్ ఆమెను ఘనంగా సత్కరించారు. నాలుగు సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన డాక్టర్ మంజూల బస్తీలో మెరుగైన వైద్య సేవలు అందించారని బస్తీ నాయకులు అభినందించారు.

## సమయ పాలనను పాటిస్తే లక్ష్యాలు చేరుకోవచ్చు : రాజేందర్‌రెడ్డి


హైదర్షాకోట్‌లోని విజయ గణపతి ఆలయంలో 2023.కాలమానిని ఆవిష్కరిస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

నార్సింగి, జనవరి 2 ప్రభాతవార్త : సమయం చాలా విలువైందని, గడిచిన ఏ ఒక్క క్షణాన్ని కూడా మనం తిరిగి వెనక్కి తీసుకురాలేమని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్‌లోని విజయగణపతి ఆలయంలో "నూతన కాల మానిని" ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయ పాలనను పాటిస్తే జీవితంలో ఉచ్చ స్థితికి చేరుకుంటామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సమయ సూచిక ప్రకారం చదువుకుంటే చాలా సులువుగా ప్రథమ శ్రణుల్లో ఉత్తీర్ణులు అవుతారని పేర్కొన్నారు. పెద్ద పెద్ద నాయకులు, అధికారులు సమయ పాలనను పాటించడం వల్లనే ఆ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరికి అంతే సమయం ఉంటుందని, దాన్ని సద్వినియోగం చేసుకున్న తీరుతోనే ఒకరు ఉన్నత స్థాయికి చేరుకుంటారని, మరొకరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారుతారని తెలిపారు. ప్రతీ ఏటా విజయ గణపతి ఆలయ కమిటీ తరపున నూతన సంవత్సర కాల మానిని తయారు చేయించడం చాలా ఆనందంగా ఉందని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సంతోషి రాజిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ టి.శ్రీధర్, కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి నారాయణ రావ్, కార్య నిర్వాహక కార్యదర్శిలు లక్ష్మీనారాయణ, పెంటారెడ్డి, మాజీ కోశాధికారి రాంచంద్రయ్య, సురేందర్, పూర్ణ చంద్రారావ్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.